క్లుప్తంగా

కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

నల్లబెల్లి : మండలంలోని లక్ష్మితండాలో కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గురుసిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వాముల పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేయగా.. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. రూ.5లక్షల నిధులు అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా తిరుపతి, ఎంపీటీసీ మాలోత్ అంజలి, టీఆర్ఎస్ నాయకులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

చెన్నారావుపేట : మండలంలోని కాల్‌నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన విలేజ్ పార్క్, అవెన్యూ ప్లాంటేషన్ పేర్ల బోర్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గోడిశాల వికాస్‌గౌడ్ కోరారు. ఈమేరకు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని విలేజ్ పార్క్, అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఏర్పాటుచేసిన పేర్ల బోర్డును మూడురోజుల క్రితం ఏర్పాటు చేయగా ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

వినతిపత్రం అందజేత



సంగెం : మంజూరైన ప్రదేశంలో కాకుండా నిబంధనలకు విరుద్ధంగా మరోచోట సీసీ రోడ్డు నిర్మించిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తు ఉప సర్పంచ్ గుగులోత్ రమేష్ ఎంపీడీఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎల్గూర్‌స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలోని రామచంద్రు తండా ట్రాన్స్‌ఫార్మర్ నుంచి చిలకమ్మ తండా వరకు సీసీ రోడ్డు మంజూరైంది. కాగా దానిని పట్టించుకోకుండా చిలుకమ్మ తండాలో గతంలో ఉన్న సీసీ రోడ్డుపైనే మళ్లీరోడ్డు వేశారన్నారు. అంతేకాకుండా మహిళా పంచాయతీ కార్యదర్శి సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా పంచాయతీ కార్యాలయంలో మరుగుదొడ్డి నిర్మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రమేష్, మురళీ, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, బొంద్యా, వీరన్న, హరిలాల్, గోపి, రాజు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



నెక్కొండ : నెక్కొండ ఎంపీడీఓగా వి. ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గీసుగొండ ఎండీపీఓ కార్యాలయ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రవీణ్‌కుమార్ ఎంపీడీఓగా పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి పాటుపడడంతోపాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ జానకిదేవి, ఏపీఓ జాకబ్, కార్యదర్శులు, ఈజీఎస్ టీఏలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

చెన్నారావుపేట : ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలంతా ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఎంసీపీఐ(యూ) మండల నాయకుడు జన్ను రమేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎల్ఎఫ్(బహుజన లెఫ్ట్)పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లోని బాగ్‌లింగపల్లి ఓంకార్ భవన్‌లో బీఎల్ఎఫ్ 5వ ఆవిర్భావ మహాసభను నిర్వహించడం జరుగుతుందని, కళాకారులు, ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

నేషనల్ యూత్ అవార్డు గ్రహీతకు సన్మానం

వర్ధన్నపేట : వర్ధన్నపేట కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. శ్రీకాంత్‌కు నేషనల్ యూత్ అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమ్మగోని ప్రభాకర్, ఎండీ అప్సర్, మల్లెపాక సమ్మయ్య, గుంటి కుమారస్వామి, గద్దం సమ్మయ్య, ఎద్దు శ్రీను, పోశాల వెంకన్న, బుచ్చిమల్లు, పైడి యాదగిరి, సోమ్లానాయక్, అఖిల్, సరోజన, చారి, నాను, ఇద్దయ్య, కుమారస్వామి, కక్ర ప్రశాంత్‌రెడ్డి, దిలీప్, రాములు, సింగాపురం ఏలియా, యాకయ్య, భీమా నాయక్, రమేష్‌రెడ్డి, బాబు, కిషన్, దేవేందర్ పాల్గొన్నారు.

నేతాజీ పోరాటం స్ఫూర్తిదాయకం



దుగ్గొండి: చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దేవేందర్



ఖానాపురం: వేడుకలను నిర్వహిస్తున్న యువజన సంఘం బాధ్యులు



సంగెం: నివాళులర్పిస్తున్న యూత్ నాయకులు, విద్యార్థులు



వర్ధన్నపేటలో..



గీసుకొండ: ధర్మారంలో..



నర్సంపేట: నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట : నేతాజీ పోరాట స్ఫూర్తిదాయకమని పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం సుభాష్ యూత్ ప్రెసిడెంట్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తినిరాజేందర్ ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ మేరుగు సాంబయ్య, సీనియర్ నాయకులు లక్కార్సు రమేష్, మాదాసి రవి, బాణాల శ్రీనివాస్, పదవ డివిజన్ అధ్యక్షుడు మోటం రవికుమార్, 13వ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ బాబా, నాయకులు దండెం రతన్‌కుమార్, పాలాయి గోవర్ధన్, పాలాయి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో సోమవారం నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌కట్ చేసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వెన్ను పూర్ణచందర్, ఉపాధ్యక్షుడు కీసరి రంజిత్, కార్యదర్శి జంగిలి రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. బోస్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ కురోజు దేవేందర్ పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో సుభాస్‌చంద్రబోస్ పాత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, బషీర్, కిరణ్, రమేష్, ప్రేమలత, కోమల పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ విగ్రహానికి సర్పంచ్ సుంకరి సాంబయ్య, మాజీ సర్పంచ్ తుళ్ల కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత పోశాల వెంకన్న, ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, బిట్ల సంపత్‌తో పాటు పలువురు నాయకులు వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు.

నేతాజీ అడుగుజాడల్లో నడవాలి

సంగెం : దేశసేవే జీవిత లక్ష్యంగా పనిచేసిన నేతాజీ సుభాస్‌చంద్రబోస్ అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని యూత్ నాయకుడు పెండ్లి పురుషోత్తంరెడ్డి అన్నారు. నేతాజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని మొండ్రాయిలో సుభాస్‌చంద్రబోస్ విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వపరిపాలన కోసం బ్రిటిష్‌వారిని ఎదిరించడానికి ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి భారతీయ సైనికుల్లో స్వాతంత్ర కాంక్షను పెంచిన మహానీయుడని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్ర మహోన్నతమైందన్నారు. ప్రతి పౌరుడు ఆయన స్ఫూర్తితో దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొనకటి రాణిమొగిలి, ఉప సర్పంచ్ పెండ్లి శారదకుమారస్వామి, మాజీ ఎంపీటీసీ కడ్డూరి సంపత్, నాయకులు స్వామి, ప్రతాప్, నరేష్ శర్మ, బాలకృష్ణ, ప్రవీణ్, కొమ్మాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గోదాసి చిన్న, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు గుల్లపెల్లి గిరిధర్ ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జీకే రాజ్‌కుమార్, గోదాసి వీరేశం, వడ్లూరి లింగమూర్తి, బైకని శ్రీధర్, జీకే సంజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందిస్తున్న హరిప్రసాద్

నెక్కొండ : కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం గ్రామ కమిటీలతోనే సాధ్యమని ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ పెండ్యాల హరిప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని కస్నా తండా గ్రామ శాఖ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగాలన్నారు. అనంతరం గ్రామ అధ్యక్షుడిగా తేజావత్ ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా బానోత్ దేవ్‌సింగ్, బానోత్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ వెంకన్న, కార్యదర్శులుగా బానోత్ దాదు, భూక్యా వెంకన్నలతోపాటు కార్యవర్గ సభ్యులను నియమించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, క్లస్టర్ సభ్యులు బండి శివకుమార్, ఇడంపాక ప్రకాశం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

వర్ధన్నపేట : మొక్కజొన్న, వరి పంటలకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల ఏఓ రాంనర్సయ్య సూచించారు. సోమవారం మండలంలోని కడారిగూడెం, ఇల్లంద గ్రామాల్లో వివిధ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొక్కజొన్నలో ఆకుమాడు తెగులు, కత్తెర పురుగు, ఎండు తెగుళ్లను గుర్తించారు. అదేవిధంగా జింక్, మెగ్నీషియం తదితర పోషకాలకు సంబంధించిన లోపాలను గమనించారు. తెగుళ్ల నివారణకు ట్రాఫి కొనజోల్, డైఫెన్ కొనజోల్ మందులు, కాపర్ ఆక్సీ క్లోరైడ్, కత్తెర పురుగుకు కొరాజిన్, వేపనూనెలను పిచికారీ చేయాలన్నారు. తీవ్రత ఎక్కువైతే సున్నం, ఇసుకలను సుడులలో వేయాలని సూచించారు. సరైన మోతాదుకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. సూక్ష్మ పోషకాల లోపాలకు మందులు పిచికారీ చేసుకుని పంటలను కాపాడుకోవాలన్నారు. లోపాలను సవరించుకుని ఆశించిన మేర దిగుబడులు సాధించాలని రైతులను కోరారు.

‘కంటి వెలుగు’ను వినియోగించుకోవాలి



నల్లబెల్లి: కంటి పరీక్షలను పర్యవేక్షిస్తున్న స్వప్న

నల్లబెల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. నల్లబెల్లి కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఎంపీపీ ఊడుగుల సునీతతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, నల్లబెల్లి మెడికల్ ఆఫీసర్ పీబీ ఆచార్యా, సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ పాల్గొన్నారు.

కంటి సమస్య పరిష్కారం..

ఖానాపురం : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు కంటి శిబిరాన్ని నిర్వహిస్తూ అద్దాల పంపిణీ చేయాలన్నారు. కంటి వెలుగుతో వృద్ధులు సంతోషంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్, సొసైటీ డైరెక్టర్ మేకల కుమారస్వామి, వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం 123మందికి, కేశవాపురం పీహెచ్‌సీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో 173 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందించారు. సర్పంచ్ పాండవుల సురేందర్, ఎంపీటీసీ మామునూరి సుమన్‌లు కంటి పరీక్ష చేయించుకోగా వైద్యాధికారి విజయ్‌కుమార్ కంటి అద్దాలు అందించారు.

రైతుల అభివృద్ధికి సర్కారు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ విజేందర్

చెన్నారావుపేట : మిర్చి కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాదావత్ విజేందర్, జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత అన్నారు. ఈమేరకు మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అక్షయ రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య అధ్యక్షురాలు చిర్ర సృజన అధ్యక్షతన సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో చెన్నారావుపేట, నెక్కొండ, దుగ్గొండి, నల్లబెల్లి రైతుల మిర్చి కొనుగోలు అక్షయ ద్వారానే జరుగుతాయని తెలిపారు. కల్లాల వద్దనే ధర నిర్ణయించి సరుకులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కంపెనీలతో ఒప్పందం చేసుకోవడం ద్వారా రైతులకు మంచి ధర వస్తుందన్నారు. మిర్చి కొనుగోలు కేంద్రం ద్వారా మంచి గుర్తింపు పొంది రాబోయే రోజుల్లో మరిన్ని ఉత్పత్తులు కొనడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఈశ్వర్, రైతులు నారాయణరెడ్డి, సాయిలు, డైరెక్టర్లు తిరుమల, అనిత, చిన్ని, వీఓఏలు శ్యాం, రమేష్, శరత్‌బాబు, జ్యోతి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేవీలో డ్రాయింగ్ పోటీలు

కాజీపేట అర్బన్ : కాజీపేట మండలంలోని కడిపికొండ గ్రామంలో గల వరంగల్ కేంద్రీయ విద్యాలయంలో సోమవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ మేరకు పరీక్షా పే చర్చ అనే అంశంపై కేవీలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో నగరంలోని జవహర్‌నవోదయ, సెయింట్ పీటర్స్, తేజస్వీ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకట్టుకునే కళాఖండాలను వారు చిత్రీకరించారు. పరీక్షా సమయంలో ఎదుర్కొనే ఒత్తిడులను కళ్లకు కట్టేలా ఆవిష్కరించారు. కేవీ ప్రిన్సిపాల్ మృదుల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కేవీ ఆర్ట్ టీచర్ వెంకన్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

గీసుకొండ : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనం వద్ద పీఆర్‌టీయూ టీఎస్-2023 డైరీని సోమవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు శంకర్‌రావు, దయాకర్, హెచ్ఎం జ్యోత్స్నప్రభ, నోడల్ అధికారి రజాక్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్..

దుగ్గొండి : తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్‌ను నర్సంపేట ఏడీఏ అవినాష్‌వర్మ సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నూతన సంవత్సరంలో రైతులంతా ఐకమత్యంగా ముందుకు సాగుతూ మంచి పంట దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ దయాకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, వేములపల్లి ఓదేలు, పేరబోయిన సాయిలు, స్వామి, శ్రీనివాస్, యశ్వంత్ పాల్గొన్నారు.

ఉచిత బీమా సౌకర్యం



నర్సంపేట : పట్టణంలోని భారత్ డెంటల్ లేజర్ కాస్మొటిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా రూ.10లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు డాక్టర్ భరత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆస్పత్రిలో ఉచిత బీమా కార్యక్రమాన్ని సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త బాల్నె సర్వేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనుకోని పరిస్థితులు ఎదురైతే తమ కుటుంబాలు రోడ్డుపాలు కాకుండా దూరదృష్టితో మెలగాలన్నారు. తక్కువ ఖర్చుతో యాక్సిడెంటల్ పాలసీలు అందుబాటులో ఉన్నాయని, అది కూడా ఇప్పుడు భారత్ డెంటల్ ఆస్పత్రిలో ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. తమ ఆస్పత్రికి వచ్చే ప్రతీ పేషెంట్‌కు యాక్సిడెంట్ పాలసీని బోనస్‌గా అందించనున్నట్లు తెలిపారు.

అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి



ఎమ్మెల్యేతో మహిళా మండలి కార్యవర్గ సభ్యులు

నర్సంపేట : చైతన్యం కోసం మహిళా మండలి సభ్యులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అందుకోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కస్తూరిబా మహిళా మండలి నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నలను మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న మహిళా మండలి నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళలంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ దార్ల రమాదేవి మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణను శాలువాతో సన్మానించి పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ, ప్రధాన కార్యదర్శి నల్ల భారతి, కోశాధికారి గుడిపూడి అరుణ, సలహాదారులు పెండెం రాజేశ్వరి, నాంపల్లి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు గన్నోజు జయప్రద, పాలడుగు అన్నపూర్ణ, సహాయ కార్యదర్శులు వేములపల్లి ఉమాదేవి, ఉగ్గిడి శ్యామల, బత్తిని శిరీష, కార్యవర్గ సభ్యులు నల్ల తేజమ్మ, చింతల కళావతి, గన్నోజు కవిత, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలో ప్రముఖ వైద్యులు విద్యాసాగర్‌రెడ్డి, విద్యారెడ్డి సారథ్యంలో నిర్వహించే పవన్ స్కిన్ అండ్ కాస్మోటాలజీ ఆస్పత్రిని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఎమ్మెల్యేను కలిసిన మున్నూరుకాపు సంఘం సభ్యులు

నర్సంపేట మండలంలోని గురిజాల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు

ఖానాపురం : గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ మేరకు మండలంలోని మంగళవారిపేట పంచాయతీని సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, పల్లెప్రకృతి వనం, డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో తడి, పొడి చెత్తను తప్పకుండా సేకరించాలన్నారు. సేకరించిన చెత్తతో వర్మికంపోస్ట్‌ను తయారు చేయాలన్నారు. శ్మశాన వాటికను వినియోగంలోకి తీసుకురావాలని, దారి సమస్యను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. నర్సరీలలో హరితహారం కోసం పెంచే మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని సూచించారు. అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని , ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీపై కేసు నమోదు

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన ఓ ఆర్ఎంపీ వైద్యుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు. చెన్నారావుపేట గ్రామ శివారులో నంబర్‌వన్ కాలనీకి చెందిన కన్నెం శివరంజని(28) గర్భస్రావం చేయించుకోవడానికి మండల కేంద్రానికి చెందిన ఓ ఆర్ఎంపీ వైద్యుడు దగ్గరకు రెండు నెలల క్రితం వెళ్లింది. ఆ వైద్యుడు ఇచ్చిన మాత్రలు వేసుకోవడంతో అధిక రక్తస్రావం అయింది. దీంతో చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ఆస్పత్రికి వెళ్లింది. పరిస్థితి విషమించడంతో ఈనెల 13న ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చిరుధాన్యాలతో అధిక లాభాలు



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

ఖానాపురం : రైతులు చిరు ధాన్యాల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ధర్మరావుపేట, ఖానాపురంతో పాటు పలు గ్రామాల్లో అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని రైతులకు అవగాహన సమావేశాలు, విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జొన్నలు, సజ్జలు, రాగి, కొర్ర, సామ, ఊద, వరిగ, అరికలను సాగు చేయడానికి ముందుకు రావాలన్నారు. రాగి, అరికలు మినహా మిగిలిన చిరుధాన్యాలతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. పుష్పాలు వికసించే వ్యవధి కాలం, పరాగ సంపర్క ప్రక్రియ వంటివి అర్థం చేసుకుంటే చిరుధాన్యాల దిగుబడిని పెంచడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నూకల సంతోష్, రాజ్‌కుమార్, ఆర్‌బీఎస్ కన్వీనర్ కత్తాల వెంకటేశ్వర్‌రావు, వెన్ను పూర్ణచందర్, ఆర్‌బీఎస్ కన్వీనర్‌లు, రైతులు పాల్గొన్నారు.

వాసవీమాతకు కలశాలతో అభిషేకం



నర్సంపేట : వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షతన వాసవీ మాతకు 108పాల కలశాలతో అభిషేకం నిర్వహించారు. ఈ మేరకు శివాంజనేయస్వామి దేవాలయం నుంచి నది జలాల కలశాలతో ఊరేగింపుగా వచ్చి వాసవీమాతకు అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో అంచూరి కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్న రామనాథం, శింగిరికొండ మాధవశంకర్, వంగేటి గోవర్ధన్, తోట బాలభాస్కర్, వేముల శ్రీను, గర్రెపల్లి శ్రీను, మాదారపు చంద్రశేఖర్, అనంతుల రామనారాయణ, దొడ్డ రవీందర్, ఇరుకుల వీరలింగం, ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.